# A.S.D. GOVT. DEGREE COLLEGE FOR WOMEN

(AUTONOMOUS)

(Re – Accredited by NAAC with 'B' Grade)

KAKINADA, E.G.Dt., A.P.

w. e. f 2018

for the admitted batch

2018 – 2019

## BOARD OF STUDIES MEETING

CONVENED ON 18 APRIL 2018

# DEPARTMENT OF TELUGU

## అన్నవరం సత్యవతీ దేవి ప్రభుత్వ మహిళా కళాశాల (స్వయం ప్రతిపత్తి), కాకినాడ
## బి.ఏ., బి.కాం., బి.యస్.సి. డిగ్రీ మొదటి సంవత్సరం - సి.బి.సి.యస్. పాఠ్య ప్రణాళిక
## జనరల్ తెలుగు - ద్వితీయ భాష - 2018-2019
## సెమిస్టర్ - 1

**I. ప్రాచీన కవిత్వం :**

(అ) నన్నయ - గంగా శంతనుల కథ
ఆంధ్ర మహా భారతం-ఆదిపర్వం-నాల్గవ ఆశ్వాసం (120-165)
"నరవరుడగు శంతనునకు" నుండి "దివ్య భూషణాలంకృత" వరకు

(ఆ) తిక్కన - ద్రౌపది పరిదేవనం - ఆంధ్రమహాభారతం -ఉద్యోగపర్వం -
తృతీయాశ్వాసం - (100-125)
"ధర్మనందను పలుకులు" నుండి "అని యూటడిలగ బలికిన" వరకు

**II. ఆధునిక కవిత్వం**

(అ) గురజాడ - కన్యక
(ఆ) శ్రీశ్రీ - దేశచరిత్రలు

**III. కథానికలు**

(అ) పాపినేని శివశంకర్ - చింతల తోపు
(ఆ) బండి నారాయణ స్వామి - సావుకూడు

**IV. వ్యాసములు**

పుల్లెల శ్రీరామచంద్రుడు - పండుగలు (అదనం)

**V. వ్యాకరణం**

(అ) సంధులు - సవర్ణదీర్ఘ, గుణ, వృద్ధి. యణాదేశ, త్రిక. గ,స,డ,ద,వాదేశ, రుగాగమ, టుగాగమ, ఆమ్రేడిత, అత్వ, ఇత్వ, ఉత్వ సంధులు.
(ఆ) సమాసాలు - తత్పురుష, కర్మధారయ, ద్వంద్వ, ద్విగు, బహువ్రీహి.
(ఇ) అక్షర దోషాలు - దోషాలు సరిదిద్ది సాధురూపాలు వ్రాయాలి.

**విద్యార్థి కృత్యాలు:**

1. శ్రీశ్రీ కవిత దేశ చరిత్రలకు సంబంధించిన పేరడీలు సేకరించండి.
2. ముత్యాల సరాలు ఛందస్సులో రచనలు చేసే ప్రయత్నం చేయండి.
3. ఆనాటి ద్రౌపది పరిస్థితిని ప్రస్తుత సమాజ పరిస్థితికి అన్వయించండి.
(పైన సూచించిన విద్యార్థి కృత్యాలు కొన్ని ఉదాహరణలు మాత్రమే. ఇటువంటివి మరిన్ని ప్రయత్నించగలరు.)
4. తెలుగు పండుగల ద్వారా తెలియదగిన తెలుగు వారి నాగరికత, సంస్కృతులను గురించి వ్యాసము వ్రాయండి.

## అన్నవరం సత్యవతీ దేవి ప్రభుత్వ మహిళా కళాశాల (స్వయం ప్రతిపత్తి), కాకినాడ.

### బి.ఏ., బి.కాం., బి.యస్.సి. డిగ్రీ మొదటి సంవత్సరం

### మాదిరి ప్రశ్నా పత్రం

### జనరల్ తెలుగు - ద్వితీయ భాష - 2018-2019

### సెమిస్టర్ - 1

**సమయం: 3గంటలు** **మార్కులు: 75**

---

**I.** ఈ క్రింది పద్యములలో ఒకదానికి సందర్భ సహిత ప్రతి పదార్థ తాత్పర్యం వ్రాయుము. **1×10=10**

(అ) తన కాజ్ఞా వశ వర్తులై మహి సమస్త క్షత్ర వంశేశులె
ల్లను భక్తింబని సేయుచుండగ విశాలంబైన సత్కీర్తి ది
గ్వనితా మౌక్తిక దామలీల వెలుగన్ వారాశి పర్యంత భూ
జన రక్షా పరుడయ్యె శంతనుండు రాజద్రాజ ధర్మస్థితిన్

లేదా

వరమున బుట్టితి భరత వంశము జొచ్చితి నందు పాండు భూ
వరునకు గోడలైతి, జనవంద్యుల బొందితి నీతి విక్రమ
స్థిరులగు పుత్రులం బడసితిన్, సహ జన్ముల ప్రాపు గాంచితిన్
సరసిజనాభ! యిన్నిట ప్రశస్తికి నెక్కిన దాన నెంతయున్

**II.** ఈ క్రింది ప్రశ్నలలో ఒకదానికి సమాధానము వ్రాయుము. **1×10=10**

(అ) 'గంగా శంతనుల కథ' పాఠ్యభాగం ఆధారంగా నన్నయ కవితా రీతులను వివరింపుము.

లేదా

(ఆ) ద్రౌపది తన ఆవేదనను శ్రీకృష్ణునితో వెలిబుచ్చుకున్న తీరును వివరింపుము.

**III.** ఈ క్రింది ప్రశ్నలలో ఒకదానికి సమాధానము వ్రాయుము. **1×10=10**

(అ) కన్యక వృత్తాంతమును తెలియజేయుము.

లేదా

(ఆ) 'దేశ చరిత్రలు'లో శ్రీశ్రీ అభ్యుదయ కవితా రీతులను వివరింపుము.

**IV.** ఈ క్రింది ప్రశ్నలలో ఒకదానికి సమాధానము వ్రాయుము. **1×10=10**

(అ) 'చింతల తోపు' కథాంశమును రచయిత మలచిన తీరు ఎట్టిది?

లేదా

(ఆ) 'సావుకూడు' కథానికలోని సందేశమును వివరింపుము.

**V.** ఈ క్రింది వానిలో రెండింటికి సందర్భ సహిత వ్యాఖ్యలను వ్రాయుము. **2×5=10**

(1) దీని నేలగలిగిన వాద యెందు బెద్ద

(2) కల్గి విక్రమంబు కాల్పనే?

(3) నీ వొక పట్ట మేలే రాజువట!

(4) పీడించే సాంఘిక ధర్మం ఇంకానా? ఇకపై చెల్లదు.

## విభాగము - ఆ

**VI.** ఈ క్రింది వానిలో మూడింటిని విడదీసి సంధి నామము తెలిపి సూత్రమును వ్రాయుము. **4×3=12**

(1) దివ్యాంగన (2) ఇచ్చోట (3) బలుపుటురి (4) పేదరాలు

(5) అత్యంత (6) కూలీలెవ్వరు (7) అక్కోమలి (8) తల్లిదండ్రులు

**VII.** ఈ క్రింది వానిలో నాల్గింటికి విగ్రహ వాక్యములను వ్రాసి సమాస నామము తెల్పుము. **4×2=8**

1) లతాంగి (2) లోక వంద్యులు (3) నెలతాల్పు (4) కోపాగ్ని (5) గంగానది

(6) బలవద్రిపులు (7) చతుర్ముఖుడు (8) మాట నేర్పరి

**VIII.** ఈ క్రింది వానిలో ఐదింటికి అక్షర దోషాలు సరిదిద్ది సాధు రూపాలు వ్రాయుము. **1×5=5**

(1) బారతము (2) శతృవు (3) ఉచ్చారణ (4) శెలవు

(5) భేధము (6) గ్రందము (7) యేనుగు (8) గరత్మంతుడు

18.4.18

18/4/18

## అన్నవరం సత్యవతీ దేవి ప్రభుత్వ మహిళా కళాశాల (స్వయం ప్రతిపత్తి), కాకినాడ.

### బి.ఏ., బి.కాం., బి.యస్.సి. డిగ్రీ మొదటి సంవత్సరం-సి.బి.సి.యస్. పాఠ్య ప్రణాళిక

### జనరల్ తెలుగు - ద్వితీయ భాష - 2018-2019

### సెమిస్టర్ - 2

**I. ప్రాచీన కవిత్వం :**

(అ) ధూర్జటి - సాయుజ్యము
శ్రీకాళహస్తి మాహాత్మ్యము -ద్వితీయాశ్వాసం (109-139)
"త్రేతాంతమునవొక్క..." నుండి "పన్నగంబు..." వరకు

(ఆ) చేమకూర వేంకట కవి - సుభద్రా పరిణయం
విజయ విలాసం - మూడవ ఆశ్వాసం (93-139)
"తనయుని పెండ్లి కేగవలె ధాత్రికి..." నుండి
"తేరెక్కి దంపతులరుగ..." వరకు

**II. ఆధునిక కవిత్వం**

(అ) జాషువా - పిరదౌసి లేఖ
("ఆ సుల్తాను..." నుండి "అనుచు లిఖించె..." వరకు)

(ఆ) గిడ్డాపు సత్యం - చెట్టు 1 నుండి 25 పద్యాలు
("శ్రీ నిధానమ..." నుండి " మహిమ నీది..." పద్యం వరకు)
(కవితా వైజయంతి పద్య సంకలనం నుండి)

**III. కథానికలు**

(అ) కేతు విశ్వనాథ రెడ్డి - నమ్ముకున్న నేల

(ఆ) ముప్పాళ్ళ రంగనాయకమ్మ - అమ్మకు ఆదివారం లేదా?

**IV. నవల**

డా॥ వి.ఆర్. రాసాని - బతుకాట

**V. వ్యాకరణం**

(అ) సంధులు - సవర్ణదీర్ఘ, గుణ, వృద్ధి. యణాదేశ, త్రిక. గ,స,డ,ద,వాదేశ, రుగాగమ, టుగాగమ, ఆమ్రేడిత, అత్వ, ఇత్వ, ఉత్వ, సంధులు.

(ఆ) సమాసాలు - తత్పురుష, కర్మధారయ, ద్వంద్వ, ద్విగు, బహువ్రీహి.

(ఇ) అక్షర దోషాలు - దోషాలు సరిదిద్ది సాధురూపాలు వ్రాయాలి.

**విద్యార్థి కృత్యాలు:**

1. సుభద్ర వివాహ ఆచారాలు - ఈనాటి వివాహ ఆచారాలు తులనాత్మకంగా పరిశీలించండి.
2. మీకు నచ్చిన ఒక చెట్టుకు సంబంధించిన పూర్తి సమాచారాన్ని సేకరించండి.
3. మీ ఇంటి నేపథ్యంలో అమ్మలకు ఆదివారం ఉందో లేదో ఒక సంఘటన ఆధారంగా కథ వ్రాయండి.
4. నమ్ముకున్న నేల కథలోని రైతుల గాథలను చిత్రాలతో దిన పత్రికల ఆధారంగా సేకరించండి.
5. ప్రాచీన పద్య భాగములోని కొన్ని ప్రధాన పదములకు పర్యాయ పదములు వ్రాయండి.

(పైన సూచించిన విద్యార్థి కృత్యాలు కొన్ని ఉదాహరణలు మాత్రమే. ఇటువంటివి మరిన్ని ప్రయత్నించగలరు.)

① [signature] ② [signature] ③ [signature]

④ [signature] ⑤ [signature] 18-4-18 ⑥ N. Durgalakshmi 18/4/18

అన్నవరం సత్యవతీ దేవి ప్రభుత్వ మహిళా కళాశాల (స్వయం ప్రతిపత్తి), కాకినాడ.

బి.ఏ., బి.కాం., బి.యస్.సి. డిగ్రీ మొదటి సంవత్సరం

మాదిరి ప్రశ్న పత్రం

జనరల్ తెలుగు - ద్వితీయ భాష - 2018-2019

సెమిస్టర్ - 2

సమయం: 3గంటలు

మార్కులు: 75

---

I. ఈ క్రింది పద్యములలో ఒకదానికి సందర్భ సహిత ప్రతి పదార్థ తాత్పర్యం వ్రాయుము. 1×10=10

(అ) శివు బూజించగ వచ్చి, బిల్వ విటప శ్రేణి నవ నాళాబ్జ భే
దన విలీనాంగము దివ్యలింగము సఖేద స్వాంతమై చూచి "నా
ది వృథా జన్మము గాదె? నాతపము భక్తిం బాడు గాకున్నె? యే
ల విచారింపగ నెల్లియున్ వ్రతము కొల్లంబోయినం జూచెదన్

లేదా

చక్కర వింటిరాజు నెకసక్కెము లాడగజాలు నెక్కుడుం
జక్కదనంబు గల్గు నెఱ సాహసపుం గొమఱుండు మ్రొక్కగా
నక్కున జేర్చి, మే నిమిరి, యౌదల మూర్కొని, చొక్కుమండె లో
నొక్కను వేడ్క నిక్కు చెవినీలని నెక్కు వజీరు దయ్యెడన్

II. ఈ క్రింది ప్రశ్నలలో ఒకదానికి సమాధానము వ్రాయుము. 1×10=10

(అ) శివ పూజలో పాము, ఏనుగులు పూనిన వైరమెట్టిది?

లేదా

(ఆ) సుభద్రా పరిణయ వృత్తాంతాన్ని వివరింపుము.

III. ఈ క్రింది ప్రశ్నలలో ఒకదానికి సమాధానము వ్రాయుము. 1×10=10

(అ) పిరదౌసి లేఖ లోని విశేషములను తెలిపి, దాని పర్యవసానములు వివరింపుము.

లేదా

(ఆ) చెట్టు గొప్పతనాన్ని గెడ్డాపు సత్యం ఏ విధంగా వర్ణించాడు?

IV. ఈ క్రింది ప్రశ్నలలో ఒకదానికి సమాధానము వ్రాయుము. 1×10=10

(అ) నమ్ముకున్న నేల ఆధారంగా గ్రామీణుల, రైతుల సమస్యలను స్థితిగతులను తెల్పుము.

లేదా

(ఆ) అమ్మకు ఆదివారం లేదా? లో స్త్రీల సమస్యలు ఏవిధంగా చర్చించబడ్డాయి?

V. ఈ క్రింది వానిలో రెండింటికి సందర్భ సహిత వ్యాఖ్యలను వ్రాయుము. 2×5=10

(1) ఆలు కపర్దికి బెట్ట జూతురె?

(2) అంతిపురంబున నుత్సవంబయ్యె నపుడు

(3) పండితులేమి చెప్పిరో

(4) గాయక వతంసమౌట నిక్కంబు గాదె

## విభాగము - ఆ

VI. ఈ క్రింది ప్రశ్నలలో ఒకదానికి వ్యాసరూప సమాధానము వ్రాయుము. 1×10=10

'బతుకాట' నవల ఆధారంగా సిద్దప్ప పాత్ర చిత్రణ చేయుము

లేదా

'బతుకాట' నవలలోని భారత నాటక ఉత్సవములను గురించి వ్రాయుము

VII. ఈ క్రింది ప్రశ్నలకు సంగ్రహ సమాధానములు వ్రాయుము. 2×5=10

1. గజ్జె పూజ
2. గుల్లప్ప
3. ఉగాది ఉత్సవాలు
4. గురువుల తోపు

XIII. ఈ క్రింది వానిలో ఐదింటికి అక్షర దోషాలు సరిదిద్ది సాధు రూపాలు వ్రాయుము. 1×5=5

(1) అంతపురము (2) ఊర్వసి (3) సద్గునము (4) లగు పతనకము

(5) అర్జనుడు (6) సుబద్ర (7) భోసాణము (8) పనగము

1)

2)

3)

4)

5) 18.4.18

6) N. Durga Lakshmi 18/4/18

# అన్నవరం సత్యవతీ దేవి ప్రభుత్వ మహిళా కళాశాల (స్వయం ప్రతిపత్తి), కాకినాడ.

## బి.ఏ., బి.కాం., బి.యస్.సి. డిగ్రీ రెండవ సంవత్సరం-సి.బి.సి.యస్. పాఠ్య ప్రణాళిక

## జనరల్ తెలుగు - ద్వితీయ భాష - 2018-2019

## సెమిస్టర్ - 3

I. ప్రాచీన కవిత్వం

1. పోతన - వామనావతారం
ఆంధ్ర మహాభాగవతం - ఎనిమిదవ స్కంధం (582-621)
"కులమున్ రాజ్యము" నుండి "రవిబింబంబుపమింప" వరకు

2. కొఱవి గోపరాజు - శాలివాహన విజయం
సింహాసన ద్వాత్రింశిక - (ప్రథమాశ్వాసం (115-165)
(సజ్జిత దానధర్మ..." నుండి "ఇట్లు విక్రమార్కుడీల్గిన... " వరకు)

II. ఆధునిక కవిత్వం

1. కుసుమ ధర్మన్న - హరిజన శతకం (1-20)
"శ్రీహరినుత..." నుండి "నీ కులంబు వారు" వరకు

2. రాయప్రోలు సుబ్బారావు - సంక్రాంతి సంబరము - మిశ్రమంజరి లోంచి
"అయిదు లక్షల అరువదేడులు... నుండి
"మంగళము సంక్రాంతి సామికి..." వరకు

III. గద్యభాగం (వ్యాస సంపుటి)

(అ) ఆచార్య గుజ్జర్లమూడి కృపాచారి - తెలుగు భాష

(ఆ) ఆచార్య రాచపాళెం చంద్రశేఖర రెడ్డి - వ్యక్తిత్వ వికాసం

IV. (ఇ) డా॥ పి.వి.సుబ్బారావు - అభివ్యక్తి నైపుణ్యాలు

V. వ్యాకరణం

(అ) ఛందస్సు - ఉత్పలమాల, చంపకమాల, శార్దూలము, మత్తేభము, కందము, తేటగీతి, ఆటవెలది.

(ఆ) అలంకారాలు - ఉపమ, రూపక, ఉత్ప్రేక్ష, స్వభావోక్తి, అతిశయోక్తి, అర్థాంతరన్యాసం, దృష్టాంతం, శబ్దాలంకారాలు.

విద్యార్థి కృత్యాలు:

1. తెలుగు వారాలు, తిథులు, నక్షత్రాలు, సంవత్సరాల పేర్లు నేర్చుకోండి.
2. మీ వ్యక్తిత్వాన్ని మీరు ఏ విధంగా మెరుగుపరుచుకుంటున్నారో వ్యాసం వ్రాయండి.
3. అంత్యానుప్రాసాలంకారంలో ఒక కవిత సొంతంగా వ్రాయండి.

# అన్నవరం సత్యవతీ దేవి ప్రభుత్వ మహిళా కళాశాల (స్వయం ప్రతిపత్తి), కాకినాడ.

## బి.ఏ., బి.కాం., బి.యస్.సి. డిగ్రీ రెండవ సంవత్సరం

## మాదిరి ప్రశ్న పత్రం

## జనరల్ తెలుగు - ద్వితీయ భాష - 2018-2019

## సెమిస్టర్ - 3

మార్కులు: 75

సమయం: 3గంటలు

---

### అ - విభాగం

1×10×10

I. క్రింది ప్రశ్నలకు వ్యాసరూప సమాధానములను వ్రాయుము.

(అ). బలి చక్రవర్తి దానశీలమును వివరింపుము.

లేదా

(ఆ). శాలివాహన విజయం ఆధారంగా విక్రమార్కుని గుణశీలములను గురించి వ్రాయుము.

1×10×10

II. (అ) హరిజన శతకంలో కుసుమ ధర్మన్న బోధించిన అంశములేవి?

లేదా

(ఆ) రాయప్రోలు సుబ్బారావు సంక్రాంతి సంబరములను వర్ణించిన విధమెట్టిది?

1×10×10

III. (అ) తెలుగు భాష ఔన్నత్యాన్ని వివరించుము.

లేదా

(ఆ) అభివ్యక్తి నైపుణ్యాలను గురించి విశదీకరించుము.

1×10×10

IV. (అ) తెలుగు సాహితీ వైభవమును గూర్చి తెలుపుము.

లేదా

(ఆ) వ్యక్తిత్వ వికాస విశిష్టతను వివరింపుము.

### ఆ - విభాగం

1×5=5

V.(అ) క్రింది పద్యాలలో ఒకదానికి భావ సౌందర్యాన్ని వ్రాయుము.

(1) నిరయంబైన నిబంధమైన ధరణీ నిర్మూలనంబైన దు
ర్మరణంబైన గులాంతమైన నిజమున్ రానిమ్ము కానిమ్ము పో
హరు డైనన్ హరియైన నీరజభవుండ భ్యాగతుండైన నౌ
దిరుగన్నేరదు నాదు జిహ్వ వినుమా ధీవర్య! వే యేటికిన్"

లేదా

(2) అర్కుని మూర్తి సర్వకళలందు ప్రవీణుడు సంగరస్థలిం
గర్కశ రాజలోక లయకాలుడు దానవినోది పాప సం
పర్క విదూరుడార్త పరిపాలన శీలనశాలి విక్రమో
దర్కుడు విక్రమార్కు డిట కతని బిల్వగ బంపు నావుడున్

1×5=5

(ఆ) ఈ క్రింది పద్యాలలో ఒకదానిని పాదభంగ దోషం లేకుడా పూరించుము.

(1.) "ఎన్నడుం బరు......................చిత్త మొల్లదు సత్తమా!"

లేదా

(2.) "సుర కామిని తన..................మరుగొడుగు క్రియన్

అన్నవరం సత్యవతీ దేవి ప్రభుత్వ మహిళా కళాశాల (స్వయం ప్రతిపత్తి), కాకినాడ.

బి.ఏ. డిగ్రీ మొదటి సంవత్సరం-సి.బి.సి.యస్. పాఠ్య ప్రణాళిక

స్పెషల్ తెలుగు - 2018-2019

సెమిస్టర్ - 1 పేపర్ - 1

---

1. శ్రీనాథుడు - కిరాతార్జునీయము - హర విలాసము - సప్తమాశ్వాసం
పద్యాలు 68 - 91 వరకు
("గాండీవ ప్రవిముక్త....." నుండి "దొడగె జంద్రార్ధ మౌళి" వరకు)

2. రామరాజ భూషణుడు - వసు చరిత్ర - తృతీయాశ్వాసం
పద్యాలు - 26 నుండి 50 వరకు
"గిరిజ తనయ....." నుండి "వసుధ సుధాంశు....." వరకు

3. పొట్లూరి నారాయణ దాసు - స్వప్న వాసవదత్తమ్ (భాస కృతికి ఆంధ్రీకరణ)
(మొత్తం అంకాలు)

1) [signature] 2) [signature]

3) 4)

5) [signature] 18.4.18 6)

## అన్నవరం సత్యవతీ దేవి ప్రభుత్వ మహిళా కళాశాల (స్వయం ప్రతిపత్తి), కాకినాడ.

### బి.ఏ. డిగ్రీ మొదటి సంవత్సరం- స్పెషల్ తెలుగు -2018-2019

### సెమిస్టర్ - 1 - పేపర్ -1

### మాదిరి ప్రశ్న పత్రము

**మార్కులు : 75** **సమయం : 3 గంటలు**

---

**భాగం -అ**

**1. ఈ క్రింది వాటిలో ఐదింటికి సమాధానాలు వ్రాయండి.** **5×5=25**

1. శివార్జునుల అస్త్ర శస్త్ర విద్యా నైపుణ్యం. 2. గిరిక విద్యా బుద్ధులు

3. 'తల్లి నిన్నెలిపించెనే సిరి కల్మినంచు నగుచుం గ్రీడింతురబ్బాలతోన్' - సందర్భ సహిత వ్యాఖ్య వ్రాయండి.

4. 'కటకటబడ దొడగె నపుడు కరము సెమర్చెన్' - సందర్భ సహిత వ్యాఖ్య వ్రాయండి.

5. యౌగంధరాయణుడు 6. వసంతకుడు

7. పంచ సంధులు 8. అర్జునునకు ఈశ్వరుడు ప్రత్యక్షమైన విధానం

**భాగం - ఆ**

**2. ఈ క్రింది ప్రశ్నలకు సమాధానాలు వ్రాయండి.**

క్రింది పద్యములలో ఒకదానికి సమగ్ర వ్యాఖ్య వ్రాయండి. **5×10=50**

1. "తెలివింబొందక యుండె నెమ్మనమునన్ దివ్యాస్త్ర మంత్రాక్షరం
బులు శారద్వత కుంభ సంభవుల సంబోధంబు సర్వంబు ని
ష్ఫలమయ్యెన్ వృథ యయ్యె నాంతర కృతాభ్యాసంబు గాండీవికిన్
గలహ క్షోణి బినాకపాణి కుహనా కౌటిల్య శిల్పంబునన్"

లేదా

"జలకములార్చి పాండు జలజచ్ఛద పాళిక గప్పితమ్మి సం
కుల దెలి దేనెలుగ్గులిడి క్రొందరగల్ గదలించు గల్వ తొ
ట్టెలల కుమారు కూతును ఘటించి భజించు నదీలలామ కో
మల కుముదాగతాళికుల మంజు రవంబున జోల వాడుచున్"

2. కిరాతార్జునీయ వృత్తాంతాన్ని వివరించండి.

లేదా

కిరాతార్జునీయంలో శ్రీనాథుని కవితా విశేషాలు.

3. గిరిక బాల్య వృత్తాంతాన్ని విశదీకరించండి.

లేదా

రామరాజభూషణుని శ్లేష చమత్కృతిని తెలపండి.

4. నాటక లక్షణాలను తెల్పి స్వప్న వాసవదత్త నాటకంతో సమన్వయించండి.

లేదా

స్వప్న వాసవదత్త నాటకంలో ఉదయనుని పాత్ర చిత్రణ

5. వాసవదత్త గుణ శీలాలు తెలపండి.

లేదా

పద్మావతీ గుణ శీలాలు వివరించండి.

## అన్నవరం సత్యవతీ దేవి ప్రభుత్వ మహిళా కళాశాల (స్వయం ప్రతిపత్తి), కాకినాడ.

## బి.ఏ. డిగ్రీ మొదటి సంవత్సరం-సి.బి.సి.యస్. పాఠ్య ప్రణాళిక

## స్పెషల్ తెలుగు - 2018-2019

## సెమిస్టర్ - 2 పేపర్ - 2

| | | | |
|---|---|---|---|
| 1. | వేమన | - | వేమన పారిస్ ప్రతి నుండి 25 పద్యాలు ఎంపిక చేసినవి. |
| 2. | ఏనుగు లక్ష్మణ కవి | - | నీతి శతకం (భర్తృహరి అనువాదం)<br>25 పద్యాలు ఎంపిక చేసినవి. |
| 3. | గడియారం వేంకట శేష శాస్త్రి | - | శివాజీ పట్టాభిషేకం - శివ భారతం |
| 4. | రాయప్రోలు సుబ్బారావు | - | కోయిల |
| 5. | ఎండ్లూరి సుధాకర్ | - | గోసంగి |
| 6. | ద్వివేది సత్యకవి | - | ఆంధ్ర ప్రతిష్ఠ<br>(ఎన్నిక చేసిన పది పద్యాలు)<br>( Added syllabus - not for semester exams) |

**అన్నవరం సత్యవతి దేవి ప్రభుత్వ మహిళా కళాశాల (స్వయం ప్రతిపత్తి), కాకినాడ.**

**బి.ఏ. డిగ్రీ మొదటి సంవత్సరం - స్పెషల్ తెలుగు - 2018-2019**

**సెమిస్టర్ - 2 - పేపర్ -2**

**మాదిరి ప్రశ్న పత్రము**

**సమయం : 3 గంటలు** **మార్కులు : 75**

---

**భాగం - అ**

**1. ఈ క్రింది వాటిలో ఐదింటికి సమాధానాలు వ్రాయండి.** **5×5=25**

1. వేమన హేతువాద దృక్పథం
2. సుభాషిత రత్నావళిలో పరోపకార పద్ధతి
3. "తలలు బోడులైన తలపులు బోడులా" సందర్భ సహిత వ్యాఖ్య వ్రాయండి.
4. "సుచరితంబుల నిల్పుము రామరాజ్యమున్" సందర్భ సహిత వ్యాఖ్య వ్రాయండి.
5. శివాజీ - పింగళే మంత్రితో చర్చించిన పట్టాభిషేక విధానం
6. కోయిల పాటలోని ఇతివృత్తం
7. గోసంగి గేయంలోని కవి భావం
8. వేమన పద్యాల్లో తాత్త్విక భావన.

**భాగం - ఆ**

**2. ఈ క్రింది ప్రశ్నలకు సమాధానాలు వ్రాయండి.** **5×10=50**

9. క్రింది పద్యములలో ఒక పద్యానికి సమగ్ర వ్యాఖ్య వ్రాయండి.

(అ) "ఆరంభింపరు నీచ మానవులు విఘ్నాయాస సంత్రస్తులై
ఆరంభించి పరిత్యజింతు రురు విఘ్నాయత్తులై మధ్యముల్
ధీరుల్ విఘ్న నిహన్య మానులగుచున్ ధృత్యున్నతోత్సాహులై
ప్రారబ్ధార్థము లుజ్జగింపరు సుమీ ప్రజ్ఞానిధుల్ గావునన్"

లేదా

(ఆ) "కత్తుల దున్ని రక్తముల కాల్వలు పాటిచి, ధర్మబీజముల్
విత్తిన క్షేత్ర నాథుడవు, పెంచిన పైరుల గాపు సేయగా
గుత్తపు గంచె వైచికొని, క్రొప్పు మంచియవెట్టి దానిపై
బెత్తము వట్టి యెక్కు: మిటు పెద్దల ధర్మము పెద్ద సేయుమీ"

10. వేమన కవితా రీతులను వివరించండి.

లేదా

సుభాషిత రత్నావళి లోని సుజన పద్ధతి విశిష్టతను తెల్పండి.

11. గురువు సమర్ధ రామదాసు శివాజీకి చేసిన హితోపదేశాన్ని తెల్పండి.

లేదా

గడియారం వేంకట శేషశాస్త్రి గారి శివభారతం లోని కవితా రీతులను వివరించండి,

12. కోయిల గూర్చి రాయప్రోలు వర్ణించిన విధం

లేదా

కోయిల ఆధారంగా రాయప్రోలు వారి కవితా మాధుర్యాన్ని తెల్పండి.

13. ఎండ్లూరి సుధాకర్ గోసంగి లో దళిత వాదాన్ని వివరించండి.

లేదా

దళిత అభ్యుదయాన్ని రచయిత చిత్రించిన విధానాన్ని పరిచయం చేయండి.

**అన్నవరం సత్యవతీ దేవి ప్రభుత్వ మహిళా కళాశాల (స్వయం ప్రతిపత్తి), కాకినాడ.**

**బి.ఏ. డిగ్రీ రెండవ సంవత్సరం-సి.బి.సి.యస్. పాఠ్య ప్రణాళిక**

**స్పెషల్ తెలుగు - 2018-2019**

**సెమిస్టర్ - 3**

---

**పేపర్ - 3**

1 ప్రాఙ్నన్నయ యుగం - సాహిత్య వికాసం
2. కవిత్రయ యుగం - నన్నయ్య - తిక్కన - ఎఱ్ఱన
3. శివ కవి యుగం - నన్నె చోడుడు - పండితారాధ్యుడు - పాల్కురికి సోమన
4. శ్రీనాథ యుగం - శ్రీనాథుడు, పోతన
5. పద సాహిత్యం - అన్నమయ్య - త్యాగయ్య
6. ప్రబంధ యుగం - ప్రబంధ లక్షణాలు - పెద్దన - తిమ్మన - శ్రీకృష్ణ దేవరాయలు రామరాజ భూషణుడు - మొల్ల

**ఆధార గ్రంథాలు :**

1. ఆంధ్ర సాహిత్య చరిత్ర - పింగళి లక్ష్మీకాంతం
2. ఆంధ్ర సారస్వత చరిత్ర - ఖండవల్లి లక్ష్మీ రంజనం
3. తెలుగు సాహిత్య చరిత్ర - దివాకర్ల వేంకటావధాని
4. తెలుగు సాహిత్య సమీక్ష (మొదటి సంపుటం) - జి. నాగయ్య
5. సాహిత్య చరిత్రలో చర్చనీయాంశాలు - జి.వి. సుబ్రహ్మణ్యం
6. సమగ్రాంధ్ర సాహిత్యం - ఆరుద్ర

అన్నవరం సత్యవతీ దేవి ప్రభుత్వ మహిళా కళాశాల (స్వయం ప్రతిపత్తి), కాకినాడ.

బి.ఏ. డిగ్రీ రెండవ సంవత్సరం - స్పెషల్ తెలుగు - 2018-2019

సెమిస్టర్ - 3 - పేపర్ -3

మాదిరి ప్రశ్న పత్రము

సమయం : 3 గంటలు | మార్కులు : 75

---

**1. ఈ క్రింది వాటిలో ఐదింటికి సమాధానాలు వ్రాయండి.** **5×5=25**

1. ప్రాఙ్నన్నయ యుగ కావ్య భాష
2. నన్నెచోడుని కవితా గుణం
3. జాను తెనుగు
4. పండితారాధ్యుడు
5. ద్విపద లక్షణాలు
6. పోతన భక్తి తత్వం
7. ప్రబంధ లక్షణాలు
8. రాయల యుగపు సాహితీ సేవ

**భాగం - ఆ**

**2. ఈ క్రింది ప్రశ్నలకు సమాధానాలు వ్రాయండి.** **5×10=50**

9. నన్నయ కవితా రీతులు వివరించండి.

లేదా

తిక్కన నాటకీయతను పరిచయం చేయండి.

10. ఎఱ్ఱన వర్ణనా వైచిత్రిని వివరించండి.

లేదా

రెడ్డి రాజుల సాహిత్య పోషణను వివరించండి.

11. శ్రీనాథుని కావ్యాలను క్లుప్తంగా పరిచయం చేయండి.

లేదా

గోన బుద్ధా రెడ్డి రంగనాథ రామాయణాన్ని పరిచయం చేయండి.

12. పద సాహిత్యానికి అన్నమయ్య చేసిన సేవ

లేదా

తెలుగు సాహిత్యానికి తాళ్ళపాక కవుల దోహదం

13. ఆముక్త మాల్యద లోని వస్తు వైచిత్రిని వివరించండి.

లేదా

నాయక రాజుల కాలంలోని వచన కావ్యాలను పరిచయం చేయండి.

**అన్నవరం సత్యవతీ దేవి ప్రభుత్వ మహిళా కళాశాల (స్వయం ప్రతిపత్తి), కాకినాడ.**

**బి.ఏ. డిగ్రీ రెండవ సంవత్సరం-సి.బి.సి.యస్. పాఠ్య ప్రణాళిక**

**స్పెషల్ తెలుగు - 2018-2019**

**సెమిస్టర్ - 4 పేపర్ -4**

---

1. నాయక రాజుల పాలనలో సాహిత్యం - యక్షగానాలు - వచన కావ్యాలు శతకాలు (సుమతి, వేమన) విజయ విలాసం
2. ఆధునిక కవిత్వం - గురజాడ, కృష్ణశాస్త్రి, జాషువ, శ్రీశ్రీ
3. నవల - కందుకూరి, ఉన్నవ, విశ్వనాథ, కొడవటిగంటి
4. నాటకం - ధర్మవరం, వేదం వేంకటరాయ శాస్త్రి, తిరుపతి వేంకట కవులు.
5. కథానిక - శ్రీపాద సుబ్రహ్మణ్య శాస్త్రి, చలం, కనుపర్తి వరలక్ష్మమ్మ, మధురాంతకం రాజారాం, రంగనాయకమ్మ

**ఆధార గ్రంథాలు:**

1. ఆంధ్ర సాహిత్య చరిత్ర - పింగళి లక్ష్మీకాంతం
2. ఆంధ్ర సారస్వత చరిత్ర - ఖండవల్లి లక్ష్మీ రంజనం
3. తెలుగు సాహిత్య చరిత్ర - దివాకర్ల వేంకటావధాని
4. తెలుగు సాహిత్య సమీక్ష (రెండవ సంపుటం) - జి. నాగయ్య
5. సాహిత్య చరిత్రలో చర్చనీయాంశాలు - జి.వి. సుబ్రహ్మణ్యం
6. సమగ్రాంధ్ర సాహిత్యం - ఆరుద్ర

అన్నవరం సత్యవతీ దేవి ప్రభుత్వ మహిళా కళాశాల (స్వయం ప్రతిపత్తి), కాకినాడ.

బి.బి.ఏ. డిగ్రీ రెండవ సంవత్సరం- స్పెషల్ తెలుగు - 2018-2019

సెమిస్టర్ - 4- పేపర్ -4

మాదిరి ప్రశ్న పత్రము

సమయం : 3 గంటలు | మార్కులు : 75

భాగం - అ

1. ఈ క్రింది వానిలో ఐదింటికి సమాధానాలు వ్రాయండి. 5×5=25

1. 'ఆధునిక కవిత్వ సృష్టికర్త గురజాడ'. చర్చించండి.
2. 'ప్రథమ నవలా రచయిత కందుకూరి'. - సమర్థించండి.
3. తిరుపతి వేంకట కవులు
4. భావ కవిత్వ నిర్వచనాలు
5. రంగనాయకమ్మ "స్త్రీ"
6. విశ్వనాథవాకి వేయి పడగలు.
7. మధురాంతకం రాజారాం
8. కనుపర్తి వరలక్ష్మమ్మ

భాగం - ఆ

2. ఈ క్రింది ప్రశ్నలకు సమాధానాలు వ్రాయండి. 5×10=50

9. ఆధునిక కవిత్వ క్రమ వికాసాన్ని క్లుప్తంగా పరిచయం చేయండి.

లేదా

జాషువా మానవీయతను వివరించండి.

10. '20 వ శతాబ్ది సాహితీ వారసుడు శ్రీశ్రీ' - విశ్లేషించండి.

లేదా

యుగకర్త గురజాడ - వివరించండి.

11. కృష్ణ శాస్త్రి భావ కవిత్వాన్ని సోదాహరణంగా వివరించండి.

లేదా

తెలుగులో వచన కావ్య రచనా పరిణామాన్ని వివరింపుము

12. మాలపల్లి నవలా కాలం నాటి సాంఘిక పరిస్థితుల్ని వివరించండి.

లేదా

స్త్రీ వాద సాహిత్యానికి చలం చేసిన సేవ.

13. విషాద సారంగధర ఆధారంగా సారంగధరుని గుణశీలాలు వివరించండి.

లేదా

ప్రతాప రుద్రీయం నాటకాన్ని పరిచయం చేయండి.

**అన్నవరం సత్యవతీ దేవి ప్రభుత్వ మహిళా కళాశాల (స్వయం ప్రతిపత్తి), కాకినాడ.**

**బి.ఏ. డిగ్రీ మూడవ సంవత్సరం-సి.బి.సి.యస్. పాఠ్య ప్రణాళిక**

**స్పెషల్ తెలుగు - 2018-2019**

**సెమిస్టర్ - 5 - పేపర్ - 5**

**తెలుగు భాషా చరిత్ర**

---

1. మాండలికాలు - రకాలు
2. తెలుగు - తెనుగు - ఆంధ్రము
3. భారతదేశంలో భాషా కుటుంబాలు
4. ద్రావిడ భాషల్లో తెలుగుకు గల స్థానం
5. అర్థ విపరిణామం

**ఆధార గ్రంథాలు :**

| | | |
|---|---|---|
| 1. భాషా శాస్త్ర సిద్ధాంతాలు | - | డా॥పి.యస్. సుబ్రహ్మణ్యం |
| 2. తెలుగు భాషా చరిత్ర | - | ఆచార్య భద్రిరాజు కృష్ణమూర్తి |
| 3. ఆంధ్ర భాషా వికాసం | - | ఆచార్య గంటిజోగి సోమయాజి |
| 4. వ్యావహారిక భాషా స్వరూపం | - | డా॥ బూదరాజు రాధాకృష్ణ |
| 5. తెలుగు భాషా చరిత్ర | - | డా॥ స్ఫూర్తి శ్రీ |
| 6. ఆధునిక తెలుగు భాషా శాస్త్ర విజ్ఞానం | - | ఆచార్య నేతి అనంతరామ శాస్త్రి |
| 7. మాండలిక వృత్తి పదకోశం | - | ఆచార్య భద్రిరాజు కృష్ణమూర్తి |
| 8. ద్రావిడ భాషలు | - | డా॥పి.యస్. సుబ్రహ్మణ్యం |

**అన్నవరం సత్యవతీ దేవి ప్రభుత్వ మహిళా కళాశాల (స్వయం ప్రతిపత్తి), కాకినాడ.**

**బి.ఏ. డిగ్రీ తృతీయ సంవత్సరం - స్పెషల్ తెలుగు - 2018-2019**

**సెమిస్టర్ - V - పేపర్ - V**

**మాదిరి ప్రశ్నాపత్రము**

**సమయం : 3 గంటలు** **మార్కులు : 75**

భాగం - అ

I. ఈ క్రింది వాటిలో ఐదింటికి సమాధానాలు రాయండి. 5 × 5 = 25

1. ఉత్తర ద్రావిడ భాషలు
2. ద్రావిడ భాషల్లో సంఖ్యావాచకాలు
3. ఆదాన ప్రదానాలు
4. మాండలిక రేఖ
5. అర్థ సంకోచం
6. ఐతరేయ బ్రాహ్మణంలో 'ఆంధ్ర' శబ్దం
7. ఆర్యభాషా కుటుంబం
8. ముండారి భాషలు

భాగం - ఆ

II. ఈ క్రింది ప్రశ్నలకు సమాధానాలు రాయండి. 5 × 10 = 50

1. భాషా - స్వరూప స్వభావాల గురించి వివరించండి.

(లేదా)

మాండలికం అంటే ఏమిటో నిర్వచించి, మాండలికాలు ఎన్ని రకాలో వర్గీకరించండి.

2. భారతదేశంలోని భాషా కుటుంబాల గురించి రాయండి.

(లేదా)

ద్రావిడ భాషా కుటుంబం గురించి, ఆ భాషల వ్యాప్తి గురించి క్లుప్తంగా రాయండి.

3. తెలుగు, తెనుగు, ఆంధ్రము పుట్టుక పరిణామం గురించి రాయండి.

(లేదా)

అర్థ విపరిణామాన్ని నిర్వచించి, అది ఎన్ని రకాలో వివరించండి.

4. ద్రావిడ భాషల్లో తెలుగుకు గల స్థానమేదో నిర్ణయించండి.

(లేదా)

ద్రావిడ భాషలకు గల సాధారణ లక్షణాల గురించి క్లుప్తంగా రాయండి.

5. ద్రావిడ భాషల పదాంశ విజ్ఞానం గురించి రాయండి.

(లేదా)

ఆదానంలోని రకాల గురించి సంగ్రహంగా రాయండి.

**అన్నవరం సత్యవతీ దేవి ప్రభుత్వ మహిళా కళాశాల (స్వయం ప్రతిపత్తి), కాకినాడ.**

**బి.ఏ. డిగ్రీ మూడవ సంవత్సరం-సి.బి.సి.యస్. పాఠ్య ప్రణాళిక**

**స్పెషల్ తెలుగు - 2018-2019**

**సెమిస్టర్ - 5 - పేపర్ - 6**

**బాల వ్యాకరణం, ఛందస్సు, అలంకారాలు, యతులు, ప్రాసలు**

---

1. బాల వ్యాకరణం - సంధి, సంజ్ఞా పరిచ్ఛేదాలు
2. అలంకారాలు - ఉపమ, ప్రతీప, రూపకం, అపహ్నుతి, ఉల్లేఖం, ఉత్ప్రేక్ష, అతిశయోక్తి, దృష్టాంత, నిదర్శనం, అర్థాంతరన్యాసం, స్వభావోక్తి
3. ఛందస్సు - వృత్తాలు, జాతులు, ఉపజాతులు
4. యతులు - స్వరయతి, గూఢస్వరయతి, అనునాసిక యతి, వర్గయతి, అపుస్వారయతి, ఋత్వసామ్యవళి.
5. ప్రాసలు - ద్విప్రాసచ త్రిప్రాస, చతుష్ప్రాస, సమప్రాస, దుష్కరప్రాస, అంత్య ప్రాస

**ఆధార గ్రంథాలు :**

1. బాల వ్యాకరణం - ఘంటాపథ వ్యాఖ్య - వంతరాం రామకృష్ణారావు
2. బాల వ్యాకరణ రమణీయము - దూసి వేంకట రమణ శాస్త్రి
3. బాల వ్యాకరణము - శ్రీ ప్రభా వ్యాఖ్య - పి. నరసింహారెడ్డి
4. ఆంధ్ర చంద్రాలోకం - అక్కిరాజు ఉమాకాన్తమ్
5. బాల ప్రౌఢ వ్యాకరణ సర్వస్వం - డా॥ స్ఫూర్తి శ్రీ
6. అప్పకవీయం - బులుసు వేంకట సత్యనారాయణమూర్తి

**అన్నవరం సత్యవతీ దేవి ప్రభుత్వ మహిళా కళాశాల (స్వయం ప్రతిపత్తి), కాకినాడ.**

**బి.ఏ. డిగ్రీ తృతీయ సంవత్సరం - స్పెషల్ తెలుగు - 2018-2019**

**సెమిస్టర్ - V - పేపర్ - VI**

**మాదిరి ప్రశ్నాపత్రము**

**సమయం : 3 గంటలు** **మార్కులు : 75**

---

## భాగం - అ

**1. ఈ క్రింది వాటిలో ఐదింటికి సమగ్ర వ్యాఖ్య వ్రాయండి.** **5×5=25**

1. ఆర్య వ్యవహారంబుల దృష్టంబు గ్రాహ్యంబు
2. క్వార్థంబైన యిత్తునకు సంధి లేదు.
3. జిత్తు బిందుపూర్వకంబగు
4. అత్తునకు సంధి బహుళము
5. దంత్య తాలవ్యంబులైన చజలు సవర్ణంబులు
5. లక్షణ విరుద్ధంబగు భాష గ్రామ్యంబు
7. ద్రుత ప్రకృతికము మీది పరుషములకు సరళములగు
8. సమాసంబునందు ద్రుతంబునకు లోపంబగు

## భాగం - అ

**ఈ క్రింది ప్రశ్నలకు సమాధానాలు వ్రాయండి.**

1. ఆదేశ సంధులను సోదాహరణంగా వివరించండి.

లేదా

ఆగమ సంధులను ఉదాహరణలతో వివరించండి.

2. ఉత్పలమాల, శార్దూల పద్య పాదాలను లక్షణాలను వ్రాసి గణ విభజన చేసి యతి ప్రాసలు గుర్తించండి.

లేదా

తేటగీతి, కంద పద్యాల లక్షణాలను వ్రాసి సోదాహరణంగా గణ విభజనచేసి యతి ప్రాసలు గుర్తించండి.

3. స్వర యతి, గూఢస్వర యతులను సోదాహరణంగా వివరించండి.

లేదా

ఋవళి, ఋత్వసామ్య వళులను సోదాహరణంగా వివరించండి.

4. ఉల్లేఖ, ప్రతీప అలంకారాలను సోదాహరణంగా వివరించండి.

లేదా

నిదర్శనం, దృష్టాంతాలంకారాలను సోదాహరణంగా వివరించండి.

5. ద్వి ప్రాస, త్రిప్రాస లను గురించి సోదాహరణంగా వివరించండి.

లేదా

సమ, అంత్య ప్రాసలను ఉదాహరణలతో వివరించండి.

## అన్నవరం సత్యవతీ దేవి ప్రభుత్వ మహిళా కళాశాల (స్వయం ప్రతిపత్తి), కాకినాడ.

## బి.ఏ. డిగ్రీ మూడవ సంవత్సరం-సి.బి.సి.యస్. పాఠ్య ప్రణాళిక

## స్పెషల్ తెలుగు - 2018-2019

## సెమిస్టర్ - 6 - పేపర్ - 7 (ఎలక్టివ్)

## జానపద సాహిత్యం - కళలు

**యూనిట్ -1**

జానపద విజ్ఞాన వర్గీకరణ – జానపద విజ్ఞానం వల్ల ప్రయోజనాలు, జానపద విజ్ఞాన అధ్యయనంపై ఇంతవరకు జరిగిన ప్రాచ్య పాశ్యాత్యుల కృషి

**యూనిట్ -2**

జానపద గేయాలు, కథా గేయాలు, అక్షణాలు, వర్గీకరణచ పౌరాణిక కథా గేయాలు, అద్భుత రస కథా గేయాలు, కరణ రస కథా గేయాలు, వీర గాథలు, స్వరూప స్వభావాలు, పల్నాటి వీర చరిత్ర

**యూనిట్ - 3**

జానపద రూపకాలు – బొమ్మలాటలు, వీధి నాటకాలు, యక్షగానాలు, గంగిరెద్దులు, పగటి వేషాలు, బుర్ర కథలు, గారడీ, ఉట్లు, వివిధ జానపద కళారూపాలు

**యూనిట్ -4**

జానపద సంగీత కారులు – పిచ్చుకకుంట్లు, శారదకాండ్రు, బవనీలు, వీరముష్టివారు, వీరన్నలవారు, గొల్లసుద్దులు, దాసరులు, జంగాలు మొ॥

ఆధార గ్రంథాలు :


1. బిరుదురాజు రామరాజు - తెలుగు జానపద గేయ సాహిత్యం
2. నేదునూరి గంగాధరం - జానపద వాఙ్మయ వ్యాసావళి
3. ఆర్వియస్ సుందరం - ఆంధ్రుల జానపద విజ్ఞానం
4. నాయని కృష్ణ కుమారి - తెలుగు జానపద గేయగాథలు

అన్నవరం సత్యవతీ దేవి ప్రభుత్వ మహిళా కళాశాల (స్వయం ప్రతిపత్తి), కాకినాడ.

బి.ఏ. డిగ్రీ తృతీయ సంవత్సరం - స్పెషల్ తెలుగు - 2017-2018

సెమిస్టర్ - VI - పేపర్ - VII - ఎలక్టివ్ - 1

జానపద సాహిత్యం - కళలు

మాదిరి ప్రశ్నాపత్రము

**సమయం : 3 గంటలు** మార్కులు : 75

---

భాగం - అ

I. ఈ క్రింది వాటిలో అయిదింటికి సమాధానాలు రాయండి. 5 × 5 = 25

1. బొమ్మలాట
2. పండరి భజన
3. వీధి నాటకాలు
4. హేమండార్ఫ్
5. పగటి వేషాలు
6. గారడి
7. నేదునూరి గంగాధరం
8. పొడుపు కథలు

భాగం - ఆ

II. ఈ క్రింది ప్రశ్నలకు సమాధానాలు రాయండి. 5 × 10 = 50

1. జానపద సాహిత్యానికి, శిష్ట సాహిత్యానికి ఉన్న తేడాలను సోదాహరణంగా వివరించండి?

(లేదా)

తెలుగులో యక్షగాన సాహిత్య చరిత్రను వివరించండి?

2. కాటమరాజు కథాగేయాన్ని పరిచయం చేయండి?

(లేదా)

జానపద కథా గేయాల గురించి రాయండి?

3. జానపద గాథలను వర్గీకరించండి?

(లేదా)

జానపద వీర గాథల ప్రాముఖ్యాన్ని చర్చించండి?

4. బుర్రకథల గురించి విపులంగా వివరించండి?

(లేదా)

జానపద గేయాల్లో తెలుగు ఆచార సంప్రదాయాలను గురించి విపులీకరించండి?

5. జానపద వాద్యాల గురించి రాయండి?

(లేదా)

జానపద సంగీత కారుల దయనీయ స్థితిని చర్చించండి?

## అన్నవరం సత్యవతీ దేవి ప్రభుత్వ మహిళా కళాశాల (స్వయం ప్రతిపత్తి), కాకినాడ.

### బి.ఏ. డిగ్రీ మూడవ సంవత్సరం-సి.బి.సి.యస్. పాఠ్య ప్రణాళిక

### స్పెషల్ తెలుగు - 2018-2019

### సెమిస్టర్ - 6 - పేపర్ - 8

### జర్నలిజం

---

**1. సమాచార వినియమం (కమ్యూనికేషన్)**

కమ్యూనికేషన్ నిర్వచనం, రకాలు, డైరెక్ట్ కమ్యూనికేషన్, వెర్బల్ కమ్యూనికేషన్, నాన్ వెర్బల్ కమ్యూనికేషన్, ఇంటర్ పర్సనల్ కమ్యూనికేషన్, ఇంట్రా పర్సనల్ కమ్యూనికేషన్, ఇండోర్ కమ్యూనికేషన్, ఔట్ డోర్ కమ్యూనికేషన్, మాస్ కమ్యూనికేషన్.

**2. జర్నలిజం:**

రిపోర్టింగ్, ఎడిటింగ్, నిర్వచనాలు, రకాలు, రిపోర్టర్ అర్హతలు, లక్షణాలు, విధులు, ఎథిక్స్ ఆఫ్ రిపోర్టింగ్, ఎడటింగ్, సబ్ ఎడిటర్, అర్హతలు, లక్షణాలు, బరువు బాధ్యతలు.

**3. న్యూస్ ఫీచర్స్ :**

ఫీచర్ న్యూస్, స్పాట్ న్యూస్, న్యూస్ ఈవెంట్స్, న్యూస్ హెడ్స్, న్యూస్ లీడ్స్, అన్ని రకాల న్యూస్‌లు, ఫీచర్ లక్షణాలు, రకాలు.

**4. తెలుగు పత్రికల చరిత్ర :**

తెలుగు పత్రికల ఆవిర్భావ వికాసాలు, తొలిదశ, మలిదశ, పరిణామదశ, విస్తరణదశ, వికాసదశ, తెలుగు పత్రికల వర్గీకరణ, రకాలు,తెలుగు పత్రికలు, పాత్రికేయులు.

**ఆధార గ్రంథాలు :**


| | | | |
|---|---|---|---|
| 1. | జర్నలిజం పరిచయం | - | బూదరాజు రాధాకృష్ణ |
| 2. | తెలుగు జర్నలిజం | - | డా॥వి. లక్ష్మణ రెడ్డి |
| 3. | తెలుగు జర్నలిజం | - | దుర్గం రవిందర్ |
| 4. | తెలుగు జర్నలిజం చరిత్ర-వ్యవస్థ | - | రాపోలు ఆనంద భాస్కర్ |
| 5. | సమాచారాల చేరవేత, పాత్రికేయత్వం | - | డా॥యస్.జి.డి. చంద్రశేఖర్ |

అన్నవరం సత్యవతీ దేవి ప్రభుత్వ మహిళా కళాశాల (స్వయం ప్రతిపత్తి), కాకినాడ.

బి.ఏ. డిగ్రీ మూడవ సంవత్సరం-సి.బి.సి.యస్. పాఠ్య ప్రణాళిక

స్పెషల్ తెలుగు - 2018-2019

సెమిస్టర్ - VI - పేపర్ - XIII

జర్నలిజం

సమయం : 3 గంటలు    మార్కులు : 75

భాగం - అ

I. ఈ క్రింది వాటిలో అయిదింటికి సమాధానాలు రాయండి.    5 × 5 = 25

1. సురవరం ప్రతాపరెడ్డి
2. బాక్స్ ఐటమ్
3. వార్త - నిర్వచనం
4. నార్ల వెంకటేశ్వర రావు
5. తొలి తెలుగు పత్రిక
6. అముద్రిత గ్రంథ చింతామణి
7. ముట్నూరి కృష్ణారావు
8. భారతి.

భాగం - ఆ

II. ఈ క్రింది ప్రశ్నలకు సమాధానాలు రాయండి.    5 × 10 = 50

1. రిపోర్టర్ అర్హతలు, విధుల గురించి రాయండి.

(లేదా)

ఎడిటింగ్ నిర్వహణ, ఎడిటర్ అర్హతల గురించి రాయండి.

2. తెలుగులో ముద్రణా దశలను విపులీకరించండి?

(లేదా)

వార్తల్లోని రకాలు, శీర్షికా ప్రాధాన్యతను చర్చించండి.

3. ప్రసిద్ధ తెలుగు పత్రికల గురించి రాయండి.

(లేదా)

జాతీయోద్యమంలో తెలుగు పత్రికల పాత్ర, ప్రాధాన్యతల గురించి తెల్పండి.

4. తొలి తెలుగు పత్రికల ఆవిర్భావ, వికాసాల గురించి రాయండి.

(లేదా)

ఫీచర్ నిర్వచనం, లక్షణాలను పేర్కొనండి.

5. ప్రాచీన కాలంలో సమాచారాల చేరవేత పద్ధతుల గురించి రాయండి.

(లేదా)

తెలుగులో స్త్రీల ప్రత్యేక పత్రికలు, వాటి ప్రయోజనాల గురించి రాయండి.

**అన్నవరం సత్యవతీ దేవి ప్రభుత్వ మహిళా కళాశాల (స్వయం ప్రతిపత్తి), కాకినాడ.**

**బి.ఏ. డిగ్రీ మూడవ సంవత్సరం-సి.బి.సి.యస్. పాఠ్య ప్రణాళిక**

**స్పెషల్ తెలుగు - 2018-2019**

**సెమిస్టర్ - 6 - పేపర్ - 8**

**ఆధునిక తెలుగు భాషా నిర్మాణం**

---

1. ఆధునిక తెలుగు భాష - సంధి, సమాస, లింగ, వచన, విభక్తి నిర్మాణం
2. ఆధునిక తెలుగు భాష - క్రియ, ప్రాతిపదికల నిర్మాణం, అకర్మక, సకర్మక, ప్రేరణార్థక, సమాపక, అసమాపక క్రియలు.
3. తెలుగు వాక్య నిర్మాణం, వాక్య భేదాలు - సామాన్య, సంశ్లిష్ట, సంయుక్త, క్రియా రహిత, క్రియా సహిత, యత్తదర్థక వాక్యాలు, కర్మణి, కర్తరి ప్రయోగాలు, ప్రత్యయాలు, పురుష బోధక, అర్థ బోధక, కాల బోధక ప్రత్యయాలు, నామ్నీకరణ.
4. తెలుగు భాష ఆధునికీకరణ ఆవశ్యకత, పద్ధతులు, సమస్యలు, తెలుగు భాష ప్రామాణీకరణ ఆవశ్యకత, సమస్యలు

**ఆధార గ్రంథాలు :**


| | | | |
|---|---|---|---|
| 1. | ఆధునిక ప్రామాణికాంధ్ర వ్యాకరణం | - | వర్జుల వేంకటేశ్వర్లు |
| 2. | ఈనాడు భాషా స్వరూపం | - | బూదరాజు రాధాకృష్ణ |
| 3. | తెలుగు భాషా తత్త్వం | - | కొమర్రాజు వేంకట లక్ష్మణరావు |
| 4. | తెలుగు భాషా చరిత్ర | - | భద్రిరాజు కృష్ణమూర్తి |
| 5. | తెలుగులో వెలుగులు | - | చేకూరి రామారావు |
| 6. | తెలుగు వాక్యం | - | చేకూరి రామారావు |
| 7. | వాడుక భాషే రాస్తున్నామా? | - | ముప్పాళ్ళ రంగనాయకమ్మ |

అన్నవరం సత్యవతీ దేవి ప్రభుత్వ మహిళా కళాశాల (స్వయం ప్రతిపత్తి), కాకినాడ.

బి.ఏ. డిగ్రీ మూడవ సంవత్సరం-సి.బి.సి.యస్. పాఠ్య ప్రణాళిక

స్పెషల్ తెలుగు - 2018-2019

సెమిస్టర్ - VI - పేపర్ - XIII

అధునిక తెలుగు భాషా నిర్మాణం (క్లస్టర్ పేపర్)

సమయం : 3 గంటలు                                                        మార్కులు : 75

భాగం - అ

I. ఈ క్రింది వాటిలో అయిదింటికి సమాధానాలు రాయండి. $5 \times 5 = 25$

1. అసమాపక క్రియలు
2. యత్తదర్థక వాక్యాలు
3. క్రియా రహిత వాక్యం
4. క్త్వార్థం
5. కర్మణి వాక్య ప్రయోగం.
6. సంశ్లిష్ట వాక్యం
7. నామ్నీకరణ
8. కాలబోధక ప్రత్యయాలు.

భాగం - ఆ

II. ఈ క్రింది ప్రశ్నలకు సమాధానాలు రాయండి. $5 \times 10 = 50$

1. ఆధునిక తెలుగు భాషలో సంధి స్వరూపాన్ని గూర్చి రాయండి.

(లేదా)

అకర్మక, సకర్మక క్రియా భేదాలను నిరూపించండి.

2. తెలుగులో సంయుక్త వాక్యాలను గురించి వివరించండి.

(లేదా)

పురుష బోధక ప్రత్యయాల గురించి రాయండి.

3. ప్రామాణిక భాష అంటే ఏమిటి? ప్రమాణ భాష ఆవశ్యకతను చర్చించండి.

(లేదా)

ఆధునిక సమాస స్వరూపాన్ని వివరించండి.

4. క్రియా సహిత వాక్యాల గురించి రాయండి.

(లేదా)

అర్థబోధక ప్రత్యయాల గురించి రాయండి.

5. లింగ, వచన, విభక్తుల గురించి రాయండి.

(లేదా)

ఆధునిక తెలుగు భాషలో వాక్య నిర్మాణం గురించి చర్చించండి.

అన్నవరం సత్యవతీ దేవి ప్రభుత్వ మహిళా కళాశాల (స్వయం ప్రతిపత్తి), కాకినాడ.

బి.ఏ. డిగ్రీ మూడవ సంవత్సరం-సి.బి.సి.యస్. పాఠ్య ప్రణాళిక

స్పెషల్ తెలుగు - 2018-2019

సెమిస్టర్ - VI - పేపర్ - XIII

తెలుగు అనువాదం (క్లస్టర్ పేపర్)

సమయం : 3 గంటలు | మార్కులు : 75

**1. అనువాదం :**

స్వరూప స్వభావాలు, అనువాద నిర్వచనం అనువాద ప్రమాణాలు, మూలభాష, లక్ష్యభాష, పదం, పదబంధం, వాక్యం, ఉపవాక్యం, లేఖనం, ప్రతిలేఖనం, అనువాదం శాస్త్రమా? కళా?

**2. అనువాదం - రకాలు :**

వివిధ రకాల అనువాదాలు - మూల విధేయానువాదం, స్వేచ్ఛానువాదం, నుడికారపు అనువాదం, యాంత్రిక అనువాదం, అనువాదకుడు, లక్షణాలు, రకాలు.

**3. అనువాద సమస్యలు :**

భౌగోళిక, భాషా సాంస్కృతికసమస్యలు, పరిష్కార మార్గాలు, అనువాద ప్రయోజనాలు

**4. అధికార భాషగా తెలుగు :**

రాష్ట్ర పాలనా యంత్రాంగంలో జరిగిన, జరుగుతున్న కృషి, అధికార భాష అవశ్యకత, అధికార భాషా సంఘం విధులు, హక్కులు, బాధ్యతలు, తెలుగు సజీవ భాషకు దోహదాలు.

**ఆధార గ్రంథాలు :**


1. అనువాద సమస్యలు - రాచమల్లు రామచంద్రారెడ్డి
2. అనువాద సిద్ధాంతాలు - డా॥యస్. అక్కిరెడ్డి
3. అధికారభాషగా తెలుగు - సి. ధర్మారావు
4. అనువాద పాఠాలు - బూదరాజు రాధాకృష్ణ
5. అనువదించడం ఎలా? - గోవిందరాజు చక్రధర్

అన్నవరం సత్యవతీ దేవి ప్రభుత్వ మహిళా కళాశాల (స్వయం ప్రతిపత్తి), కాకినాడ.

బి.ఏ. డిగ్రీ మూడవ సంవత్సరం-సి.బి.సి.యస్. పాఠ్య ప్రణాళిక

స్పెషల్ తెలుగు - 2018-2019

సెమిస్టర్ - VI - పేపర్ - XIII

తెలుగు అనువాదం (క్లస్టర్ పేపర్)

సమయం : 3 గంటలు మార్కులు : 75

భాగం - అ

I. ఈ క్రింది వాటిలో అయిదింటికి సమాధానాలు రాయండి. 5 × 5 = 25

1. లక్ష్యభాష
2. పదం - పదబంధం
3. అనువాద ప్రమాణాలు
4. యాంత్రికానువాదం
5. భావానువాదం
6. స్వేచ్ఛానువాదం
7. అనువాద సమస్యలు
8. శాస్త్రానువాదం.

భాగం - ఆ

II. ఈ క్రింది ప్రశ్నలకు సమాధానాలు రాయండి. 5 × 10 = 50

1. అనువాద నిర్వచనాలను సోదాహరణంగా వివరించండి?

(లేదా)

అనువాదకుడు, అనువాదంలో అనుసరించాల్సిన పద్ధతులను పేర్కొనండి.

2. అనువాద ప్రయోజనాలు పేర్కొనండి.

(లేదా)

అనువాదం శాస్త్రమా? కళా? చర్చించండి.

3. వివిధ రంగాలలో జరుగుతున్న అనువాద కృషిని గురించి చర్చించండి.

(లేదా)

అనువాద విధానంలో పత్రికల పాత్రను గురించి రాయండి.

4. అధికార భాషగా తెలుగు ఆవశ్యకతను చర్చించండి.

(లేదా)

అధికార భాషా అమలుకు ప్రభుత్వం చేపట్టిన చర్యల గురించి రాయండి.

5. తెలుగు మృతభాష అవుతుందా - చర్చించండి.

(లేదా)

ఉత్తమ అనువాద విధానాలను పేర్కొనండి.